తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం

11 జూలై 2026

పేజీలు : 8

Follow :



# విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

## తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చాలి : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి జగిత్యాల జిల్లా జూలై 10 (జనంసాక్షి):**

యువత చదువుకునే సమయంలో డ్రగ్స్ జోలికి పోవద్దని, విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను



సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. "ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది" అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు బానిసైన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మంత్రి కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు ఎలాంటి సంకోచం లేకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, "నషా ముక్త్ భారత్" పోస్టర్‌ను ఆవిష్కరించారు.





# శాంతిభద్రతల పరిరక్షణకు 'సీసీ కెమెరాల' నిఘా అత్యంత కీలకం

## కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

వార్తా లోపలి పేజీలో

## ఉన్నత లక్ష్యాల సాధనకు క్రమశిక్షణతో కూడిన

# విద్య , నైపుణ్యాలే విజయానికి పునాది

## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ - పీజీ కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, జూలై 10 ( జనంసాక్షి) :**

స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ – పీజీ కళాశాల లో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా డా. బి. మధుసూదన్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు డిగ్రీ విద్యను కేవలం ఒక సర్టిఫికెట్ సాధనగా కాకుండా, తమ భవిష్యత్తుకు బలమైన పునాదిగా భావించి క్రమశిక్షణ, నైపుణ్యాలు, విలువలతో ముందుకు సాగాలని ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ – పీజీ కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం దేశ, విదేశాల్లో డిగ్రీ విద్యకు విశేష ఆదరణ ఉందని, ఉన్నత విద్య, ఐటీ రంగం, బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు తదితర అనేక అవకాశాలు డిగ్రీ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు విద్య, నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొంటూ, ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువు పై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ పూర్వ ఎన్‌సీసీ కంపెనీ కమాండర్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, జీవితంలో వ్యక్తిగత, కుటుంబ, వృత్తిపరమైన, సామాజిక బాధ్యతలను సమతుల్యంగా నిర్వహించిన వారే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ 3 – 4 గంటలు చదువుకు కేటాయించాలని, వేకువనే నిద్రలేచి సమయపాలన పాటించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితం చేసి, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలకు అనుగుణంగా అందిస్తున్న శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలు, ఉన్నత విద్యా మార్గాలు, పోటీ పరీక్షల కోచింగ్ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులు కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ప్రతిభ కనబరచాలని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, 200 మందికి పైగా ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలను త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలి

- ○ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ○ఎస్ఐఆర్ అమలులో అలసత్వం ప్రదర్శించిన సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ
- ○ బీ.ఎల్.ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ బీఎల్ఓ లకు సహకరించాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10 : జనంసాక్షి**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారంలను తగిన వివరాలతో పూరించి త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటర్లకు సూచించారు. వివరాలను డిజిటలైజేషన్ చేయాల్సి ఉన్నందున, నిర్ణీత గడువు వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఫారాలను నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని ఓటర్లను కోరారు. శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటి కమిషనర్ పవన్ కుమార్ శర్మ న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణలోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డితో పాటు అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు.




మిగతా 3లో

### కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో పోలీసు అధికారులకు

# 4 రోజుల సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ పూర్తి

## సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ కోత్వాల్ రమేష్



**కరీంనగర్ బ్యూరో జూలై 10 (జనంసాక్షి) :**
తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ ఆదేశాల మేరకు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్లు, ఇతర పోలీసు సిబ్బందికి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ ఆధ్వర్యం లో 4 రోజుల సైబర్ క్రైమ్ కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించబడిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ కోత్వాల్ రమేష్ తెలిపారు. ఈ శిక్షణలో ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణులు, సైబర్ నేరాల దర్యాప్తు విధానాలు, సైబర్ చట్టాలు, సాంకేతిక అంశాలు, బాధితులకు సత్వర సేవలు అందించే విధానాలు, సైబర్ నేరాల పై అవగాహన వంటి అంశాల పై పోలీసు అధికారులకు సమగ్ర శిక్షణ అందించారు. శిక్షణ ప్రారంభానికి ముందు ప్రీ - టెస్ట్ , శిక్షణ అనంతరం పోస్ట్ - టెస్ట్ నిర్వహించి పాల్గొన్న అధికారుల అవగాహనను అంచనా వేయడంతో పాటు వారి నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు సైబర్ నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై విలువైన అవగాహన పొందామని, ఇటువంటి శిక్షణలు విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ... ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, గిఫ్ట్ స్కామ్‌లు, ఏపీకె ఫైల్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఇతర సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు లిలిలి.ఇ.ఎవతీఇతీతివ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. అలాగే బ్యాంకు ఖాతాలకు సంబంధించిన మోసాలు జరిగిన వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు పోలీసు అధికారుల దర్యాప్తు సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అధికారులు తెలిపారు. ఈ 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, పోలీసు అధికారులకు నాణ్యమైన శిక్షణ అందించిన కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది చూపిన కృషి , సమన్వయం, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**సదాశివనగర్, జూలై10: (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం కుప్రియాల్ శివారులోని మంగలిగుట్ట వద్ద పేకాట స్థావరంపై సదాశివనగర్ పోలీసులు దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు మూడు కార్డులతో పేకాట ఆడుతుండగా, ఇద్దరిని పట్టుకుని వారి వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్‌తో పాటు రూ. 2,380 నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జూదం చట్టవిరుద్ధమైన నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని సూచించారు. తమ పరిసరాల్లో అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా పోన్న దేవేందర్



**సదాశివనగర్, జూలై10 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా పోన్న దేవేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకత్వానికి పోన్న దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తాం

### సామాజిక తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10 జనంసాక్షి :**
విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తూ వారిని కంటికి రెప్పలా కాపాడుతామని సామాజిక తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ అన్నారు. ఎస్ టీ ఎఫ్ జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా క్రాంతి కిరణ్ రాథోడ్ నియమించిన సందర్భంలో శుక్రవారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం విద్యా రంగంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, సరైన వసతులు సౌకర్యాలు లేక విద్యార్థులు నాన్న కష్టాలు పడుతున్నారని అన్నారు. సరైన విద్యా బోధన అందక పోటీ పరీక్షలను తట్టుకోలేక వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక తెలంగాణ ఫ్రంట్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి వారితో కలిసి విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామని, విద్యార్థులకు సరైన విద్యాబోధన తోపాటు అన్ని రకాల వసతులు అందేలా చూస్తా మని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన క్రాంతి కిరణ్ రాథోడ్ కు నియామక పత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ ఎఫ్ సురేష్ నాయక్, వికాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భాషిత పాఠశాలలో వైభవంగా చండీ హోమం నిర్వహణ

**ఆర్మూర్,జూలై 10(జనంసాక్షి):**
శ్రీ భాషిత పాఠశాలలో కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ఆధ్వర్యంలో దుర్గామాత చండీ హోమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య వేద పండితుల మంత్రోచ్చారణలతో,అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ట్రస్మా ప్రెసిడెంట్ సాదుల మధుసూదన్,జనరల్ సెక్రెటరీ యన్. రమేష్ రావు,కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ శ్రీ భాషిత పాఠశాలలో ప్రతి విద్య సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న చండీ హోమం శ్రీ దుర్గా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని, విద్యార్థులు విద్యలో ఉన్నత విజయాలు సాధించాలని, ఆరోగ్యం,ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని, పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని చండీ హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పాల్గొన్న వారందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం: నవంబర్ 28న పరీక్ష

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జులై10 (జనంసాక్షి)**
జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 2027-28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ - ఏఔఋ 2027 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ అని స్పష్టం చేశారు. అభ్యర్థులు `https://navodaya.gov.in` - `http://cbseitms.rcil.gov.in/nvs/` వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 న జిల్లాలో నిర్ణయించిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం విజయవంతం

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి ప్రతినిధి జులై10 (జనంసాక్షి)**
పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని 38వ మరియు 19వ వార్డులలో ప్రత్యేక అవగాహన, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల నివారణ, గృహ పరిసరాల్లోని నీటి తొట్టెలు, పాత టైర్లు, కుండలు, ప్లాస్టిక్ సామాగ్రిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం. వ్యాధుల అదుపు,నిల్వ నీటి వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చైర్‌పర్సన్ సూచించారు. స్వచ్ఛతఇళ్ల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పొడిగా, పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె ప్రజలను కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. ప్రతి శుక్రవారం ఇంట్లో నిల్వ ఉన్న నీటిని పారబోసి, డ్రైడేగా పాటించడం ద్వారా డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా మనల్ని, మన కుటుంబాన్ని కాపాడుకోవచ్చు. ఈ కార్యక్రమంలో వార్ కౌన్సిలర్లు భాను, సత్యం, యూనిస్, హనుమంతరావు డి ఈ, మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# తలకాయ కూరలో ఈగలు కలకలం..

◆రాయికల్‌లో చికెన్ ఫ్రై సెంటర్‌పై వినియోగదారుడి ఫిర్యాదు

◆ఆహార భద్రత అధికారికి ఫిర్యాదు చేసిన బాధితుడు

◆అస్వస్థతకు గురైతే ఖర్చులు భరిస్తాం : యాజమాన్యం

రాయికల్, జూలై 10 (జనంసాక్షి): పట్టణంలోని లావణ్య చికెన్ ఫ్రై సెంటర్‌లో కొనుగోలు చేసిన తలకాయ కూరలో ఈగలు కనిపించిందంటూ ఓ వినియోగదారుడు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కూరలో ఈగ కనిపించిన విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన స్పందన లభించలేదని బాధితుడు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల లావణ్య చికెన్ ఫ్రై సెంటర్‌లో తలకాయ కూర కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లాడు. తన మిత్రులతో కలిసి భోజనం చేసే సమయంలో కూరలో ఈగలు కనిపించడంతో వారు ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం ఈ విషయాన్ని సంబంధిత యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు."ఇది వర్షాకాలం. ఈగలు రావడం సహజం. ఈగలు పొరపాటున వచ్చి ఉండొచ్చు. ఒకవేళ వినియోగదారుడికి ఏదైనా అస్వస్థత ఎదురైతే ఆస్పత్రి ఖర్చులను మేమే భరిస్తాం. కూరకు చెల్లించిన డబ్బులు కూడా తిరిగి ఇస్తాం" అని తెలిపినట్లు సమాచారం.

అయితే, "గతంలో కూడా ఇదే వ్యక్తి మా వద్ద కొనుగోలు చేసిన ఆహారంపై ఫిర్యాదు చేశాడు. ఒకసారి సమస్య వచ్చిందని భావిస్తే మళ్లీ మా వద్దకు ఎందుకు వస్తున్నారు? ఇంకోసారి మా దగ్గర కొనుగోలు చేయకండి" అని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అంతేకాకుండా, "హైదరాబాదు లాంటి నగరాల్లోనే ఇలాంటి ఫిర్యాదులపై పెద్దగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇక్కడ ఏమి చేస్తారు? ఆహార భద్రత అధికారులు కూడా ఏమీ చేయరు. మీరేం చేస్తారో చేసుకోండి" అంటూ స్పందించినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, తలకాయ కూరలో ఈగలు కనిపించిన ఘటనపై బాధిత వినియోగదారుడు సంబంధిత ఆహార భద్రత అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కూరలో ఈగలు కనిపించిన ఫొటోలు,ఇతర వివరాలను అధికారులకు అందజేసి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని



స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఆహార భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచిస్తున్నారు. ఈ ఘటనపై ఆహార భద్రత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ప్రజారోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను నిర్ధారించాలని వినియోగదారులు కోరుతున్నారు.



## నూతన డి.ఈ.ఓ గా శ్రీరామ్ కొండయ్య పదవి బాధ్యతల స్వీకరణ

రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 10 (జనంసాక్షి) సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా విద్యాధికారిగా శ్రీరామ్ కొండయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ మొండయ్య ను టీ.జీ.పి.ఈ.టి, ఏ సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు,తడికల సురేష్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన క్రీడా వసతులు, క్రీడా సామగ్రి, విద్యార్థుల సంక్షేమం, అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతి పత్రాన్ని జిల్లా విద్యాధికారికి సమర్పించారు.అదేవిధంగా,ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించనున్న పాఠశాల క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా విద్యాధికారి తమ విలువైన సూచనలు, సలహాలు అందిస్తూ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని జిల్లా విద్యాధికారి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మిషన్ భగీరథ నీళ్లు వృధా..

## పట్టదా అధికారులకు ఈ వృధా..

పెద్ద కొడప్గల్ జూలై 10 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ముత్యాల పోచమ్మ దేవాలయం సమీపంలో ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయి. పైపులైను పగిలి వేల లీటర్ల మిషన్ భగీరథ నీళ్లు ప్రధాన రహదారిపై పారుతున్నాయి. మండలంలోని అనేక గ్రామాల్లో త్రాగడానికి మిషన్ భగీరథ నీళ్లు రాక అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ మాత్రం వృధాగా పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపైనే నీళ్లు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే నీటి లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.



## ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారంలను త్వరితగతిన బీ.ఎల్.ఓలకు అందించాలి

ఆయా జిల్లాల వారీగా ఎస్.ఐ.ఆర్ అమలులో ఇప్పటివరకు సాధించిన ప్రగతి గురించి అడిగి తెలుసుకుని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల నుండి ఎన్యూమరేషన్ ఫారంల స్వీకరణ, వాటి వివరాలను డిజిటలైజ్ చేయడంలో వెనుకంజలో ఉన్న సూపర్వైజర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పురోగతి చూపని నిజామాబాద్ అర్బన్ పరిధిలోని ముగ్గురు సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎస్.ఐ.ఆర్ అమలు తీరును తేలికగా తీసుకోరాదని, నిర్దిష్ట గడువు లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని వారిపై ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువు సమీపించిన దృష్ట్యా శని, ఆదివారాలు సెలవు దినాలలో కూడా పని చేయాలని తేల్చి చెప్పారు. వచ్చే సోమవారం నాటికి అర్బన్ లో 35 శాతం, రూరల్ నియోజకవర్గాల పరిధిలో 50 శాతం ప్రక్రియ పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, రోజువారీ ప్రగతిని తనకు నివేదించాలని ఆదేశించారు. బీ.ఎల్.ఓలకు సహకారం అందించేలా వీ.ఓ.ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో కూడిన వారిని వాలంటీర్లుగా నియమించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఎన్యూమరేషన్ ఫారాలు సరైన విధంగా పూరించడంలో వారికి సహకరించాలని హితవు పలికారు.ప్రతి బీ.ఎల్.ఓ వద్ద ఫొటోలతో కూడిన ఓటరు జాబితా తప్పనిసరిగా ఉండాలన్నారు. వివరాల పరిశీలన సమయంలో అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జాబితాపై రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బీ.ఎల్.ఏలు స్థానికంగా అందుబాటులో ఉంటూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు బీ.ఎల్.ఓలకు తగిన సహకారం అందించాలని అన్నారు. ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఎన్యూమరేషన్ ఫారంలు సేకరిస్తూ బీఎల్ఓ లకు అందించాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఎన్యూమరేషన్ ఫారంలు అందించే విషయంలో ఓటర్లు తాత్సారం చేయకుండా, వెంటనే ఫారాలను వివరాలతో నింపి బీ.ఎల్.ఓలకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయలక్ష్మి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఆర్డీఓ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

ఇందల్వాయి,( జనం సాక్షి) జూలై 10: ఇందల్వాయి మండల కేంద్రంలోని డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని



తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ, ఎమ్మార్వో జి బాలయ్య. ఎంపీఓ, ఐకేపీ ఏపీఎం, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు), ఐసీడీఎస్ అధికారులు, ఏపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, చౌకధరల దుకాణాల (ఎఫ్‌పీ షాప్) డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిపాల్ తండా ప్రభుత్వ పాఠశాలకు గ్రీన్ బోర్డు, విద్యా సామగ్రి అందజేసిన సామాజిక సేవకుడు గోపాల్ నాయక్

### విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం : సేవాభావాన్ని అభినందించిన గ్రామస్తులు

సిరికొండ, జూలై 10 (జనం సాక్షి): సిరికొండ మండలంలోని మహిపాల్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సామాజిక సేవకుడు గోపాల్ నాయక్ తన వంతు సామాజిక బాధ్యతగా గ్రీన్ బోర్డు, చార్టులు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు మెరుగైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మక్బూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు గోపాల్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రీన్ బోర్డు ద్వారా విద్యార్థులకు పాఠాలు మరింత సులభంగా, స్పష్టంగా బోధించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంతోష్, రవి నాయక్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

# సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన "అల్ఫోర్స్" జూనియర్ కళాశాలల "విభావరీ"

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి






**కరీంనగర్ బ్యూరో, జూలై 10 (జనంసాక్షి) :**
విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, నిరంతరం కృషి చేయడం ద్వారా లక్ష్యాలను సాధించగలుగుతారని, తల్లిదండ్రులకు ఖ్యాతిని తీసుకురాగలరని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని శుభం గార్డెన్స్ లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల "విభావరి" పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆరంభం నాటి నుండి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నదని, విద్యార్థులను ఉత్తమమైన స్థానాలలో స్థిరపరుస్తున్నదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా కష్టపడాలని, విజయాలను సాధించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అత్యధిక సీట్లు సాధించినదని హర్షం వ్యక్తం చేశారు. 2025 - 26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు ఘన సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏ సమయంలో ఏ పరీక్షనైనా చాలా సులభం ఎదుర్కోవచ్చుని, విజయాలను నమోదు చేసి ఉత్తమమైన స్థానాలను కైవసం చేసుకోగలుగుతారని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల ఆశయాలకనుగుణంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రణాళికలను రూపొందిస్తూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు అధిక అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తూ, చారిత్యాత్మక అడుగులు వేస్తున్నదని, అద్భుతమైన చరిత్రను నమోదు చేస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ, తల్లిదండ్రులను వారి అమూల్యమైనటువంటి సహాయ సహకారాలను అందిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థలను అగ్రగామిగా నిలపాలని కోరారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరింపచేసాయి. ఈ కార్యక్రమం లో వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు 'సీసీ కెమెరాల' నిఘా అత్యంత కీలకం : కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

- ◆కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో 21 నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్
- ◆ కమిషనరేట్ వ్యాప్తంగా మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం
- ◆యువత డ్రగ్స్, సైబర్ గేమింగ్ అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలి
- ◆రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే 'రహవీర్' పథకం ద్వారా రూ.25 వేల బహుమతి



**గన్నేరువరం, జులై 10 (జనంసాక్షి):**
శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సీపీ గౌష్ ఆలం, ఐపీఎస్ పేర్కొన్నారు. గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది సీసీ కెమెరాలను, పారువెళ్ల గ్రామంలోని ఎనిమిది సీసీ కెమెరాలను, గునుకుల కొండాపూర్ గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసీంపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాసీంపేటలో విద్యార్థులు, ప్రజలతో ఏర్పాటు చేసిన విస్తృత అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా సీపీ
పాల్గొని ప్రసంగించారు.

**సీసీటీవీల విస్తరణ:**
ప్రతి గ్రామం, పట్టణం, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూలను సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశం. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు.

**సైబర్ నేరాలు - ఆన్‌లైన్ గేమింగ్ ముప్పు:**
ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఆన్‌లైన్ గేమింగ్ బారిన పడి డబ్బులు నష్టపోవడమే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోనూ ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు.

**మత్తు పదార్థాల నిర్మూలన:**
యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100' కు సమాచారం అందించాలి. యువత మత్తుకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలన్నారు.



**రోడ్డు భద్రత - రహవీర్ పథకం:**
వాహనదారులు, ప్రయాణికులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం 'రహవీర్ పథకం'కింద రూ. 25,000 నగదు పురస్కారం అందిస్తుంది. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలి.
సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాసీంపేట సర్పంచ్ చంద్రయ్య, పారువెళ్ల గ్రామ సర్పంచ్ లక్ష్మి - రాంరెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు సీపీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, గన్నేరువరం ఎస్సై జి. నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సందవేణి ఐలయ్య,వార్డు మెంబర్ ఆడెపు రాజు, స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జి.ఓ. నెం. 25 సవరించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి

### టీజీయూఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు డిమాండ్



**కథలాపూర్ జూలై 10 (జనంసాక్షి)**
ప్రభుత్వం అమలు చేస్తున్న జి.ఓ. నెం. 25లోని నిబంధనలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి, నాణ్యమైన విద్య అందించడానికి అనుకూలంగా లేవని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీ జీ యు స్ ) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం అమలులో ఉన్న ఉపాధ్యాయ పోస్టుల విధానం విద్యార్థుల విద్యా అవసరాలను సమర్థవంతంగా తీర్చలేకపోతోందన్నారు. అందువల్ల విద్యార్థి?ఉపాధ్యాయ నిష్పత్తిని 1:20గా నిర్ణయిస్తూ జి.ఓ. నెం. 25ను ప్రభుత్వం తక్షణమే సవరించాలని వారు డిమాండ్ చేశారు.
అలాగే ఉపాధ్యాయ పోస్టులను ఈ విధంగా మంజూరు చేయాలని కోరారు:

1-20 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు
21-40 మంది విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు
41-60 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు
61-80 మంది విద్యార్థులకు ఐదుగురు ఉపాధ్యాయులు

81 మంది మరియు అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులతో పాటు ఒక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ( పి ఏసు హెచ్ ఎం ) పోస్టు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవిష్యత్తు, విద్యార్థుల విద్యా హక్కు, నాణ్యమైన విద్యను పరిరక్షించే దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని జి.ఓ. నెం. 25లో తక్షణ సవరణలు చేపట్టాలని టీజీయూఎస్ జగిత్యాల జిల్లా నాయకులు కోరారు.



# 40ట్రాక్టర్ల అక్రమ ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు..

### గ్రామాల్లో ఇసుక డంపులు ఉంటే సమాచారం ఇవ్వాలన్న ఎస్సై జగదీశ్వర్




**చిగురుమామిడి జులై 10 (జనంసాక్షి):**
గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా తరలించిన ఇసుక డంపులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను డంపుగా పోయడం నేరమని చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంతోపాటు దాని పరిధిలోని అంటకాలపల్లిలో,ఉల్లంపల్లి గ్రామాలలో నాలుగు చోట్ల అక్రమంగా ఇసుక తరలించి నిల్వఉంచిన ఇసుక డంపులను సుమారు 40ట్రాక్టర్ల లోడుల ఇసుకను పట్టుకొని శుక్రవారం సీజ్ చేసినట్లు చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.ఉల్లంపల్లిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు.

## జాతీయ ఆహార భద్రత పథకంలో కంది పంటపై అవగాహన కార్యక్రమం

**కథలాపూర్ జూలై 10( జనం సాక్షి)**



కథలాపూర్ మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో 'జాతీయ ఆహార భద్రత పథకం' కింద ఇచ్చిన కంది పంట విత్తనాలను ఇచ్చినటువంటి భూషణరావుపేట కూన అశోక్, తండ్రియాల మిట్టపల్లి వెంకటరెడ్డి, సిరికొండ చిట్యూరి మల్లయ్య, ఇప్పపల్లి యాగండ్ల తిరుపతి,దులూరు ఇప్ప లచ్చయ్య వారి క్షేత్రాలలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా శైలేంద్ర నాసీనులు అయినా తైరాం 2గ్రాం కేజీ ఫర్ సీడ్ కార్బన్డిజన్ 2 గ్రాం కేజీ సీడ్ లేదా జీవ సంబంధ విత్తన శుద్ధి కొరకు ట్రైకోడ్ దాం వీరోడి 8 గ్రాములు కేజీ సీడ్ తో విత్తన శుద్ధి చేయాలని దీని ద్వారా నేల మరియు విత్తనాల ద్వారా సంక్రమించే వివిధ రకాల వేరుకుళ్ళు వడలు తెగుళ్ళను సమర్ధవంతంగా అరికట్టవచ్చును ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ.సుష్మ శ్రీ, హరీష్, సంధ్యారాణి, మౌనిక, రాఘవేంద్ర, పాల్గొనడం జరిగింది.

## అర్హులందరికీ ఓటు హక్కు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి..

**సర్ లో ఓటర్లతో బిఎల్ ఎలు భాగస్వామ్యం కావాలి..**

**బిఎల్ ఏ ల సమావేశంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ పిలుపు..**



**చిగురుమామిడి జూలై 10 (జనంసాక్షి):**

అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కును కల్పించే బాధ్యతను బిఆర్ఎస్ బిఎల్ ఎ లు తీసుకోవాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు.శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలో బిఎల్ఎలతో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్సీ రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అన్ని గ్రామాల్లో సర్ ప్రక్రియను బిఆర్ఎస్ నాయకులు ఓటర్ జాబితా ఫారాలను పూర్తి వివరాలతో పొందుపరిచి ఓటర్లకు సహకరించాలన్నారు.అనేక సమస్యలు ఓటర్లలో ఉన్నాయని,వాటిని నివృత్తి చేయాలన్నారు.జులై 24వరకు గడువు ఉన్నందున సాధ్యమైనంత తొందరగా జాబితా ఫారాలను బి ఎల్ ఓ లకు అందజేయాలన్నారు.ఏమైనా ఓటర్లలో సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్,కరీంనగర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ దొంగ ఓట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఆర్ఎస్ నాయకుల పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్,కత్తుల రమేష్ యాదవ్,తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి,ఎస్ కె సిరాజ్,వేణు,మల్లేశం, రవీందర్ రెడ్డి,సంపత్ రెడ్డి,సర్పంచులు ఒంటెల కిషన్ రెడ్డి,రమేష్,కృష్ణమాచారి, సర్వర్ పాషా,యువ న్యాయవాది బెజ్జంకి రాంబాబు,శ్రీనివాస్, మల్లేశం,శరబంధ రెడ్డి,హనుమల్ల సత్య నారాయణ, తదితర గ్రామాల బి ఎల్ ఏ లు,నాయకులు పాల్గొన్నారు.

## బోనగిరి భాస్కర్ ను సన్మానించిన సంఘ సభ్యులు

**కమ్మర్పల్లి జులై 10 (జనంసాక్షి)**



మండలంలోని ఉప్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నియమితులలైన బోనగిరి భాస్కర్ ను ఎలిమేటి,గోపిడి సంఘ సభ్యులు శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్ లో సంఘ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అని అన్నారు.సన్మానించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్ద మనసులు గడ్డం రమేష్,భువనగిరి రఘువీర్,కళ్ళెం శ్రీను,కొమ్ముల రాజేశ్వర్ మరియు సంఘం సభ్యులు భువనగిరి శంకర్,భువనగిరి లక్ష్మణ్,కొమ్ముల సంతోష్ గోపిడి లింగారెడ్డి,కొమ్ముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిపల్లె ట్రాక్టర్స్ సంఘం అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి ఎన్నిక..

**ఉపాధ్యక్షులుగా వడియాల ముకుంద రెడ్డి,కార్యదర్శిగా నక్క శివ యాదవ్**

**చిగురుమామిడి జులై 10 (జనంసాక్షి):**



మండలంలోని లంబాడిపల్లె ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు.అధ్యక్షులుగా అనుమండ్ల శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వడియాల ముకుందరెడ్డి,కార్యదర్శిగా నక్క శివయాదవ్, డైరెక్టర్ లుగా కర్ర అశోక్ రెడ్డి,చందబోయిన శ్రీనివాస్ యాదవ్,శ్యామకుర మోహన్ రెడ్డి,ఐరెడ్డి మహేందర్ రెడ్డి,నందికొండ సుమంత్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యుడికి ధన్యవాదాలు తెలిపారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి అందరి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని,అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీఅధ్యక్షులు నక్క నాగారాజు యాదవ్,మాజీఉపాధ్యక్షులు కాటం శ్రీనివాస్ రెడ్డి,మాజీకార్యదర్శి కాటం రత్నాకర్ రెడ్డి,చందబోయిన బాలయ్య,లస్మయ్య,నల్లాల కిషన్,అది తిరుపతి, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## బోనగిరి భాస్కర్ ను సన్మానించిన సంఘ సభ్యులు

**కమ్మర్పల్లి జులై 10(జనంసాక్షి)**




మండలంలోని ఉప్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నియమితులలైన బోనగిరి భాస్కర్ ను ఎలిమేటి,గోపిడి సంఘ సభ్యులు శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్ లో సంఘ అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అని అన్నారు.సన్మానించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్ద మనసులు గడ్డం రమేష్,భువనగిరి రఘువీర్,కళ్ళెం శ్రీను,కొమ్ముల రాజేశ్వర్ మరియు సంఘం సభ్యులు భువనగిరి శంకర్,భువనగిరి లక్ష్మణ్,కొమ్ముల సంతోష్ గోపిడి లింగారెడ్డి,కొమ్ముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హాసకొత్తూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి ఎడ్ల శ్రీకాంత్ ఎన్నిక

**కమ్మర్పల్లి జులై 10(జనంసాక్షి)**



మండలంలోని హాసకొత్తూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎడ్ల శ్రీకాంత్ ను ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మార్కెట్ కమిటి ఛైర్మెన్ పాలేపు నర్సయ్య,మాజీ మండల అధ్యక్షులు సుంకేట రవి డీసీసీ నాయకులు తక్కురి దేవేందర్ గ్రామ సర్పంచ్ నలిమేల రేవతి గంగారెడ్డి,ఉప సర్పంచ్ మనోహర్,రమేష్,శ్రీనివాస్,యూత్ సభ్యుడు క్రాంతి,మల్లేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండలం విద్యా సంస్థల బంద్ విజయవంతం

**ఇందల్వాయి( జనంసాక్షి):**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇందల్వాయి మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ విజయవంతం అయిందని ఖఆూజ జిల్లా ఉపాధ్యక్షులు నితిన్, ఇందల్వాయి మండల కార్యదర్శి ఎం. మున్నా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 27 వేల ప్రభుత్వ పాఠశాల మూసివేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గమన్నారు. దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాలు వద్దకు దూరమయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయి పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలను పర్యవే పర్యవేక్షించే ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్యకు సరిపడా టీచింగ్ నాట్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖఆూజ ఇందల్వాయి మండల ఉపాధ్యక్షులు అరవింద్, నాయకులు జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మాజీ ఎంపీపీ

**మంథని, (జనంసాక్షి ) :**

రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర అభివృద్దె లక్ష్యంగా విదేశాలకు వెళ్లి తిరిగి స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా వారి నివాసంలో పెద్దపల్లి జిల్లా మంథని మాజీ ఎంపీపీ కొండ శంకర్, మిత్ర బృందం పుష్పగుచ్ఛం అందించి మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి తండ్రి మృతికి సంతాపం

**కుటుంబానికి ధైర్యం చెప్పిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు**

**ముత్తారం జులై 10(జనంసాక్షి):**

పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం తండ్రి లింగయ్య 80 శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు వెంటనే చొప్పరి సదానందం స్వగృహానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శ్రీను బాబు, జిల్లా ఉపాధ్యక్షుడి చొప్పరి సదానందం తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ లింగయ్య మంచి వ్యక్తి. కుటుంబానికి ఏకష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలి" అని అన్నారు.మృతుడి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నామని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం ఆపివేయాలి

### - ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి

ఆర్మూర్, జూలై 10 ( జనంసాక్షి):

మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం ఆపివేయాలని కోరుతూ 20 వార్డు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ కు శుక్రవారం వినతిని అందజేశారు. పెర్కిట్ కుక్కలగుట్ట వెనుక ప్రాంతంలో 20 వార్డుకు సంబంధించిన 10% స్థలంలో వార్డు ప్రజల సౌకర్యార్థం జిమ్ నిర్మాణం చేపట్టారు. దాని పక్కనే ఉన్న స్థలంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం జెసిబి తో గుంతలు చేపట్టగా కాలనీవాసులు వద్దంటూ అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పై విషయానుసారం 10% స్థలంలో మిషన్ భగీరథ నిర్మాణం ఆపివేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతితో తెలిపారు. ఈ స్థలంలో నర్సరీ, చిన్నపిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలం, వాకింగ్ ట్రాక్ లాంటివి చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ఉండగా మరొకటి నిర్మాణం ఎలా చేపడుతారని వారు అధికారులను ప్రశ్నించారు. కాలనీవాసుల జోక్యంతో అధికారులు అక్కడినుండి వెనుతిరిగారు.



## ఎస్ఐఆర్ లో వంద శాతం పురోగతి సాధించిన బిఎల్ఓలను అభినందించిన బోధన్ ఆర్డీవో విజయ కుమారి

బోధన్, జూలై 10 ( జనంసాక్షి ) : బోధన్ నియోజకవర్గంలోని రాంపూర్ బందారుపల్లి బిఎల్వోలు ఎస్ఐఆర్ లోగల డిజిటైజేషన్ ప్రక్రియ లో వంద శాతం పురోగతి సాధించినందుకు శుక్రవారం వారిని బోధన్ ఆర్డీవో విజయ కుమారి అభినందించారు. బోధన్ శాసన సభ (012) నియోజకవర్గంలోని బిఎల్వోలు సునంద (రాంపూర్), ఏ. అనసూయ (బందారుపల్లి) లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయ పరిపాలన అధికారి ఈ. సాయిలు, బోధన్ తహసీల్దార్ పీ. విఠల్, ఎపిక్ నాయిబ్ తహశీల్దార్ నాగమణి, సీనియర్ అసిస్టెంట్ సుశీల, బోధన్ మండల ప్రణాళికా మరియు గణాంకాల అధికారి అశోక్ గారు, ఆపరేటర్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో 'సే నో టు డ్రగ్స్' 2కే ర్యాలీ

### కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ, వరంగల్ జిల్లా జూలై 10 (జనంసాక్షి): మాదక ద్రవ్యాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం ఆదేశాల మేరకుహనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న "సే నో టు డ్రగ్స్" నినాదంతో 2కే అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి అజీమ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు కోరారు.





## మొక్కలు నాటి సంరక్షించాలి

చందుర్తి (జనంసాక్షి): వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని ఆశిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం అన్నారు. మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం వన మహోత్సవంలో కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో రోడ్ల ప్రక్కన చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగయ్య, కార్యదర్శి మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



వీణవంక జూలై 10 (జనం సాక్షి) వీణవంక చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరకొర సిబ్బందితో పూర్తి స్థాయిలో వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.వీణవంక మండలంలోని చల్లూరు గ్రామస్తులు పీహెచ్సీలో ప్రజలకు సరైన వైద్యం అందడంలేదని ఫిర్యాదు చేయగా శుక్రవారం రోజున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్,మెడికల్ షాపు,ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలించి, డా.సంతోష్ ను వివరాలు అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి మొత్తం12 మంది సిబ్బంది మంజూరై ఉన్నప్పటికీ వారిలో ఆరుగురు డిప్యుటేషన్ పై ఆయా ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్నారని,చల్లూరులో మాత్రం ఒక్క వైద్యాధికారి,అరకొర సిబ్బందితో ఆసుపత్రి నిర్వహణ జరుగుతుండటంతో ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు సమయం పాలన పాటించాలని వారు అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి వెంకటరమణ తో ఫోన్లో మాట్లాడుతూ డిప్యుటేషన్ పై వెళ్ళిన సిబ్బందిని వెంటనే చల్లూర్ ఆసుపత్రి విధుల్లోకి తీసుకురావాలని, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా పేద,నిరుపేద కుటుంబాల ప్రజలే వస్తారని,వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని,ప్రజల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్ రావు,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక – తిరుపతి రెడ్డి,సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎండి ఫసియొద్దీన్,వార్డు సభ్యులు,నాయకులు జక్కు నారాయణ,పొదిల రమేష్, స్వామి,పుల్లారెడ్డి,తాండ్ర శంకర్, సిద్ధంపల్లి మహిపాల్ రెడ్డి,సదానందం, తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ లో హరిహర క్షేత్రం సేవా కార్యక్రమాలు అభినందనీయం : ఎంఈఓ శోభారాణి



వీణవంక జూలై10 (జనంసాక్షి) వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్రం పోషక సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎంఈఓ శోభారాణి అన్నారు. వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో హరిహర క్షేత్రం పోషక సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో 2026 – 2027 విద్య సంవత్సరం చదువుతున్న స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు,అంగన్వాడీ చిన్నారులకు లర్నింగ్ మెటీరియల్ తోపాటు బ్యాగులు,పెన్నులు పెన్సిళ్లు,మండల విద్యాధికారి శోభారాణి,హరి హర క్షేత్రం పోషక సమితి ట్రస్ట్ సభ్యులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.అనంతరం హరిహర క్షేత్రం సమితి ట్రస్ట్ సభ్యులకు ఘనంగా శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీణవంక జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి,స్థానిక పాఠశాల ఉపాధ్యాయినిలు,హరిహర క్షేత్రం పోషక సమితి ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కోర్టుల భవన నిర్మాణం కొరకు హై కోర్టు రిజిస్ట్రార్ జనరల్ ని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు



మెట్ పల్లి, జూలై 10 (జనంసాక్షి ) మెట్ పల్లి కోర్టు ఆవరణలో నూతనంగా ఐదు కోర్టుల భవన నిర్మాణం కోసం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ యస్ గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులుము కలవడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత మెట్ పల్లి కోర్టు బిల్డింగ్ శిథిలావస్థకి చేరుకున్నందున, దాని స్థానంలో నూతన కోర్టు భవనం నిర్మించాలని వినతిపత్రం అందించమన్నారు. అలాగే రాబోవు నూతన కోర్టుల కోసం, బార్ అసోసియేషన్ గది, మండల్ లీగల్ సర్వీసెస్ కార్యాలయం, మీడియాషన్ సెంటర్ మరియు క్లయింట్స్ వెయిటింగ్ గది కోసం కొత్త గదుల్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం కోర్టుకి ఆనుకుని ఉన్నా 38 గుంటల ఖాళీ ఎస్సారెస్పి స్థలం కూడా కోర్టుకి కేటాయించేలా కృషి చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నర్సింహారెడ్డి మరియు లా సెక్రటరీ పాపిరెడ్డి లని కలిసి పలు కోర్టు మరియు న్యాయవాదుల సమస్యలపై చర్చించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నూతన బార్ కౌన్సిల్ సభ్యులు అనంత సేన రెడ్డి, హైకోర్టు న్యాయవాదులు అల్లూరి దివాకర్ రెడ్డి, ఎ. వినయ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, చెర్లపల్లి ఆనంద్ గౌడ్, ఒజ్జల శ్రీనివాస్, బిగుల్లా శంకర్ ఉన్నారు.

## సింగరేణి కార్మికులకు సీజనల్ వ్యాధులపై అవగాహన: డాక్టర్ కారం పద్మ..




గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్.1 ఏరియాలోని జీడికే 1 అండ్ 3 ఇంక్లైన్ గనిలో వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కారం పద్మ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై సింగరేణి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కారం పద్మ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, పరిశుభ్రమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ, కలుషిత నీటి వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించి పరిశుభ్రత పాటించడం, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.అనంతరం ఉద్యోగులతో సురక్షిత విధుల నిర్వహణకు సంబంధించిన భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్ జక్కుల్వార్, సేఫ్టీ ఆఫీసర్ జి. మహేష్ పాల్గొన్నారు. వెంటిలేషన్ ఆఫీసర్ ఎస్. శ్రీను, పిట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. సాయి నిహాల్, వివిధ విభాగాల అధికారులు, సూపర్వైజర్లు, టెక్నీషియన్లు, జనరల్ షిఫ్ట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది

## నేడు ఇవ్వకుండా 420 పార్టీ గా మారింది..

○కాంగ్రెస్ కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది.. ఇక సమరమే..

○కరీంనగర్ అబివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు..

○బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా ఇంచార్జి శాంతి కుమార్..



కరీంనగర్ బ్యూరో/గంగాధర,జూలై 10(జనంసాక్షి) : కాంగ్రెస్ సర్కార్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని, ఆచరణ సాధ్యం కానీ 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజానీకాన్ని దగా చేసిన ఆ పార్టీనీ గద్దె దించే వరకు పోరాటం ఆపేది లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ ఇంచార్జి శాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా బిజెపి విస్తృత సాయి సమావేశం శుక్రవారం రోజున గంగాధర మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ముఖ్య అతిథి శాంతి కుమార్ లు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే కరీంనగర్ దిశా దశ మారిందని, ముఖచిత్రం మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు. అదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాకు అందిస్తున్న అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇసుకమాఫియారాజ్యమేలుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోద్బలంతోనే సామాన్యుడికి ఇసుక అందకుండా దోపిడీ జరుగుతోందని మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితుల దృశ్య తాగు,నీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆయా డిక్లరేషన్లను అటకెక్కించిందని ఘాటుగా విమర్శించారు.ఎస్సి, ఎస్టీ బీసీ సామాజిక వర్గాల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. బి.ఆర్.ఎస్ – కాంగ్రెస్ దొందూ దొందేనని ,గత బి.ఆర్.ఎస్ పాలన మాదిరే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తోందని, ఈ రెండు పార్టీల తీరు ఒక్కటేనని తేల్చిచెప్పారు.మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కింది స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అందరం కష్టపడి పని చేయాలని, రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ, మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్, కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ, కార్పొరేటర్ వాసాల రమేష్ , రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, లతో పాటు అపేక్షిత రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, వివిధ మోర్చా బాధ్యులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

○ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

○ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్



జమ్మికుంట, జూలై 10 (జనంసాక్షి): రాష్ట్రంలోని అన్ని రంగాల హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మికుంట మండలం కోరపల్లిలో కరీంనగర్ జిల్లా కో ఆపరేటివ్ హమాలి కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జమ్మికుంట మండల అధ్యక్షులు వంగ ఓదేలు అధ్యక్షతన జరిగింది.సమావేశానంతరం ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కో–ఆపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు దించేటప్పుడు అనేకమైనటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వీరికి ప్రమాద బీమా సౌకర్యం,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా కార్మిక శాఖ ప్రభుత్వ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన రాష్ట్ర మహాసభలో కో ఆపరేటివ్ హమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందని రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈనెల 12వ తేదీన కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ జిల్లా మహాసభ జరగనున్నాయని దీనికి కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు.సెప్టెంబర్ లో కరీంనగర్ నగరం లొ సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో జిల్లాలోని హమాలి కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కోరపెల్లి యువ చైతన్య తాపీ సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్,అధ్యక్షులు కనకం కుమార్, ఉపాధ్యక్షులు బోయిని సమ్మయ్య,టి.నర్సింగరావు, సలహాదారులు ఇల్లందుల చందు, బోయిని అంకుస్, పోచయ్య లతోపాటు దాదాపు 20 మంది కార్యకర్తలు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీలో చేరారు.ఈ సమావేశంలో కో ఆపరేటివ్ హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మచనపల్లి శ్రీనివాస్,యుగేందర్, గిరవేణి రాజు,తిక్క శ్రీధర్,గేల రాములు,కే.తిరుపతి,బండారి స్వామి,బీర్ల నరేష్, పి.రాజయ్య,పి.ఈరన్న, ఎల్.సుమన్,పిల్లి రాజు, పి.ఐలయ్య,కిరణ్,బి.రాజు కార్మికులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ పరిధిలో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత నిఖీలు

## నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు :ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతి కుమార్



జమ్మికుంట, జూలై 10 (జనంసాక్షి) ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కాంత్రికుమార్ అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట పోలీసు స్టేషన్ పరిధిలోని ఇల్లందకుంట, సిరిసేడు గ్రామంలో కిరాణా షాపులు, హోటల్స్, పాన్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా గంజాయి, మత్తు పదార్ధాలు విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించామని. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు. ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా, సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## నిర్లక్ష్యంపై అధికారులకు తీవ్ర హెచ్చరిక

హుజురాబాద్, జూలై 10 (జనంసాక్షి) : హుజురాబాద్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులను నిలదీశారు. పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, తాగునీటి సరఫరా, మురుగు కాలువల నిర్వహణ, చెత్త సేకరణ, ప్రధాన చౌరస్తాల పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులను ప్రశ్నిస్తూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల నుంచి నిరంతరం ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని చేపట్టాల్సిన పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, దీనివల్ల ప్రజలు అనవసర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పట్టణంలోని ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగాలని, మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చెత్త సేకరణను ప్రతిరోజూ సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన చౌరస్తాలు, రహదారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని, నిర్లక్ష్యం లేదా అలసత్వం ఏమాత్రం సహించబోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులను ఎంతమాత్రం ఉపేక్షించేది లేదు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.హుజురాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా, సమస్యల రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రతి సమస్యపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.



## జనసేన పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమ నేత సామాజిక కార్యకర్త

## మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మీసాల శ్రీనివాసరావు

జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10: జనంసాక్షి నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత సామాజిక కార్యకర్త మీసాల ఫౌండేషన్ అధినేత మీసాల శ్రీనివాసరావు శుక్రవారం రోజున హైదరాబాద్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నివాసంలో జనసేన పార్టీలో చేరారు.అనంతరం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మీసాల శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మీసాల శ్రీనివాస్ తమకు 20 సంవత్సరాల అనుబంధం కలదని అదే విధంగా మీసాల ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో సంతోషకరమని అన్నారు. అనంతరం జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలకు చేరువై జనసేన సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం మీసాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు ప్రజా సేవకు పార్టీ కట్టుబాటు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు తెలిపారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు..



## పదవీ బాధ్యతలు చేపట్టిన ఏక చక్ర శివాలయ కమిటీ నూతన కమిటీ ప్రతినిధులు

**బోధన్, జూలై 10 ( జనంసాక్షి ) :**
బోధన్ ఏక చక్ర శివాలయం నూతన కమిటీ ప్రతినిధులు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో నూతనంగా నియమించిన కమిటీ చైర్మన్ గా అంగటి లక్ష్మణ్ రావు పటేల్ తో పాటు కమిటీ ప్రతినిధులు ఆరుగొండ శంకర్, సున్నం గంగాధర్, జక్కం వీరప్ప, ఈరపురం మౌనిక లు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన చైర్మన్ కమిటీ ప్రతినిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య ఉత్తర్వుల మేరకు రేనివేషన్ కమిటీ సభ్యులకు దేవస్థానం నుండి ఆలయ ఈవో నాయకం రాములు ఘనంగా సన్మానించారు.

## జూలై 13న ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

### బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య

**బోధన్, జూలై 10 (జనంసాక్షి )**

భారత ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో జూలై 13న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకుని ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు వయసు గల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను వేసుకోవాలని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య స్పష్టం చేశారు. శుక్రవారం బోధన్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, కేజీబీవీ, మైనారిటీ, రెసిడెన్షియల్, సాంఘిక సంక్షేమ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీఎంసీ (జేసీ) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ మొదటి సంవత్సరం వరకు చదువుతున్న 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండాజోల్ మాత్రలను తప్పనిసరిగా అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసారంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో తనుసరిగా నులిపురుగుల మాత్రం మింగించాలని తెలపడం జరిగింది. అన్ని విద్యాసంస్థలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రతి అర్హత కలిగిన విద్యార్థికి ఆల్బెండాజోల్ మాత్ర అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోధకు వైద్యాధికారిని డాక్టర్ విద్య, డాక్టర్ సమత, డాక్టర్ ఫాతిమా, వైద్య సిబ్బంది కిరణ్, రాజు, రవి, ఐసిడిఎస్ సిబ్బంది, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## మొక్కలను,చెత్తడబ్బాలను పంపిణీ చేసిన సర్పంచ్

**ముత్తారం,జూలై 10(జనంసాక్షి):**

పచ్చదనం పెంపు, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేందుకు గ్రామ సర్పంచ్ గురువారం మొక్కలు,చెత్తడబ్బాలను పంపిణీ చేశారు. హరితహారం,స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకు ఇంటింటికీ పండ్ల మొక్కలు,నీడనిచ్చే మొక్కలను అందజేశారు.అదే సమయంలో తడి చెత్త,పొడి చెత్త వేరుచేయడం కోసం రెండు రకాల చెత్తడబ్బాలను కూడా పంపిణీ చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ...ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలి. మొక్కలు నాటడమే కాదు, వాటిని సంరక్షించే బాధ్యత కూడా మనదేనని ఆమె అన్నారు . అదేవిధంగా గ్రామాన్ని చెత్త రహితంగా ఉంచేందుకు ప్రతి ఇంట్లో చెత్తడబ్బాలు తప్పనిసరిగా ఉండాలి. తడి,పొడి చెత్తను వేరుగా వేసి పంచాయతీ వాహనానికి ఇవ్వాలని సర్పంచ్ సూచించారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు.ప్రజల స్పందిస్తూ మొక్కలు,చెత్తడబ్బాలు ఉచితంగా అందడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.మొక్కలు ఇవ్వడంతో పాటు వాటి పెంపకం గురించి కూడా చెప్పారు.ఇక నుంచి ఇంటి చెత్తను రోడ్డుపై వేయకుండా డబ్బాలో వేస్తాం" అని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లీశ్వరి,వార్డ్ సభ్యులు నిమ్మతి సంపత్,మార్త మహేందర్,దామ మదన్, ఒడ్నాల రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ పావని,ప్రజలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని సౌందాల గ్రామం..

### - కుల.. మతం లేని వ్యవస్థను ఏర్పాటు చేసింది..
### - న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్..



గోదావరిఖని, జనంసాక్షి :
సౌందాల గ్రామ పంచాయితీ ఒక విప్లవకర నిర్ణయంతో ప్రపంచాన్ని అబ్బుర పరిచిందనీ..ఆ గ్రామం చైతన్యాన్ని చాటిందనీ..ఆ గ్రామం ఆ రాష్ట్రానికే కాదు.. యావత్ దేశానికి ఆదర్శమని.. ఎవరో పెట్టిన కులాన్ని,మతాన్ని మేమెందుకు మోయాలి.. మేమెందుకు కులమతాలతో నలిగి పోవాలి.. అని వారు ఎంతో చైతన్యంతో ధైర్యంతో ముందడుగు వేశారని న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వేముల అశోక్ అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కులం వద్దు.. మతమూ వద్దు మేమంత ఐక్యంగా కలిసి మెలిసి బతుకుతాము అని ఈ లోకానికి కొత్త దారి చూపెట్టారని ఆయన పేర్కొన్నారు.వారి చైతన్యానికి దేశం మొత్తం ఉలిక్కి పడిందన్నారు.న్యూఇండియా పార్టీ ఎప్పటి నుండో కులాన్ని రద్దు చేస్తాము అని, ఉద్యమాలు చేయడం జరుగుతున్నదనీ.. ఉద్యమము ఊపు అమెరికా దాక వెళ్లిందన్నారు.అయితే అమెరికా దాక వెళ్లిన విషయం వింత అని పింఛలేదనీ, మనదేశంలో మహారాష్ట్రలో సౌందాల గ్రామంలో కులరహిత సమాజం ఏర్పడ్డది అన్న వార్త మాత్రం మాకు ప్రపంచ వింతగా కనిపించింది..వినిపించిందన్నారు. మా పోరాటం వృధా కాదు.. ప్రజలు గ్రహి స్తారు.. ఆలోచిస్తారు.. మారతారన్నారు.(ప్రతి ఒక్కరికీ 5 కోట్ల రూపాయల ఆర్థిక లబ్ది చేకూర్చి కులాన్ని రద్దు చేస్తాము అనేది మా సిద్ధాంతం) మన్నారు.ఐతే మహారాష్ట్రలో వారికి వారే మారారా లేక మా ఉద్యమ ప్రభావం ఏమైనా ఉందా..ఏదిఏమైనా మేము సౌందాల గ్రామం సందర్శించి ఆ చైతన్యాన్ని మన ఆంధ్ర, తెలంగాణ యావత్ భారత దేశవ్యాప్తంగా తీసుకరావాలనేది మా ఆకాంక్ష.. అందులో భాగంగా ప్రతి ప్రజా పుట్టగానే ఐదు కోట్లకు అధిపతి చేయడం మా ప్రధాన లక్ష్యం ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ జెవి రాజు, అశోక్ వేముల, జనగామ తిరుపతి, రణవీని సతీష్, చాణిక్య యాదవ్, రణవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## సర్ పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**రుద్రంగి జూలై 10 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ ఐ ఆర్ ఫామ్ నింపడానికి ఓటర్లకు సహాయం కొరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఓటర్లకు ఫారాలు నింపడానికి సహాయపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత బిఎల్వోలు సర్ పారాలు ఇంటింటికి అందించారు. కానీ వాటిని ఎలా నింపాలో అర్థం కాక వృద్ధులు, చదువు రానివారు ఇబ్బందులకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సహాయపడే విధంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి సహాయ కేంద్రాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు అంబటి శ్రీనివాస్, నాయకులు కట్కూరి దాసు, దయ్యాల శ్రీనివాస్ తో పాటు తదితరులు ఉన్నారు.



## చల్లూరు ప్రధాన రహదారి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

**వీణవంక జూలై 10 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి?చల్లూర్ ప్రధాన రహదారి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వినతిపత్రం కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పిఆర్ఈఈ జనార్ధన్,కు మల్లారెడ్డిపల్లి?చల్లూర్ ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. మల్లారెడ్డిపల్లి?చల్లూర్ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామాల్లో అంబులెన్స్లు, రావడానికి ఇతర వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు.అందువల్ల ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులను ప్రారంభించాలని వినతిపత్రం ద్వారా కోరారు.కార్యనిర్వాహక ఇంజనీర్ జనార్ధన్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు వెంటనే తీసుకుంటామని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందిస్తున్న మల్లారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ అర్సం శ్రీనివాస్,మూడో వార్డు సభ్యులు కర్రె నాని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ యువతకు ఉచిత మెగా స్కిల్ శిక్షణ ?

### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

**కరీంనగర్ టౌన్, జూలై 10, ( జనం సాక్షి)**
గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో గిరిజన సంక్షేమ శాఖ, ట్రైకార్ మెగా స్కిల్ సెంటర్?హైదరాబాద్ ఆధ్వర్యంలో కరీంనగర్లో మెగా స్కిల్ శిక్షణపై అవగాహన (ఒరియెంటేషన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జూలై 9న ప్రభుత్వ గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలుర, బాలికల వసతి గృహాలు మరియు ప్రభుత్వ గిరిజన రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల ఎస్టీ యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. బ్యూటీషియన్, సాఫ్ట్వేర్ డెవలపర్, హార్డ్వేర్ ఁ నెట్వర్కింగ్, వేర్హౌస్ సూపర్వైజర్, హోటల్ మేనేజ్మెంట్ వంటి ఉద్యోగావకాశాలు ఉన్న కోర్సుల్లో పూర్తిగా ఉచిత శిక్షణ అందించనున్నట్లు వివరించారు. శిక్షణతో పాటు ఉచిత హాస్టల్ వసతి, భోజనం, ప్లేస్మెంట్ సౌకర్యాలు కూడా కల్పిస్తామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో ట్రైకార్ స్కిల్ కౌన్సిల్ హైదరాబాద్ ప్రతినిధులు శశి, శిరీష్, మానస, శ్రీకన్య పాల్గొని కోర్సుల వివరాలు, అర్హతలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. సంగీత విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రం రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ సమీపంలోని పిర్జిపూర్, కొత్తగూడ ఫ్రూట్ మార్కెట్ వద్ద ఉన్న ట్రైకార్ మెగా స్కిల్ సెంటర్లో పనిచేస్తుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 95154 78887 నంబర్ను సంప్రదించాలని అధికారులు సూచించారు.





## ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

### వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 10 (జనం సాక్షి);**
ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ,పోలీస్ స్టేషన్ల పనితీరు,నేరాల దర్యాప్తు పురోగతి,ప్రజలకు అందిస్తున్న సేవలను నిరంతరం పర్యవేక్షణలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శుక్రవారం వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి,స్టేషన్ రికార్డుల నిర్వహణ,సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు,పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి,ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రజా భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించేలా విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ఆస్తి నేరాలు, చోరీలు, గంజాయి అక్రమ రవాణా,ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని,విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్,ఎస్.ఐ లక్ష్మణ్,సిబ్బంది ఉన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

○27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల క్లస్టర్లగా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు
○అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యాశాఖ మంత్రిని నియమింకపోవడం విచారకరం
○ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్



**ఇల్లంతకుంట జూలై 10(జనంసాక్షి )**
రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇల్లంతకుంట మండలంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా అయ్యింది. ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం బాధాకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల క్లస్టర్లుగా చేసి పేద విద్యార్థుకు విద్యను దూరం చేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, నాయకులు చరణ్, కార్తీక్, మహేష్,రాజు, అనిల్,ఈశ్వర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీలో మంథని నాయకులకు పదవులు




**మంథని, జూలై 10, (జనంసాక్షి) :**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న మంథని ప్రాంతానికి చెందిన పలువురు ఉద్యమకారులకు ఫోరం రాష్ట్ర కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ నియామకాల్లో భాగంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వేల్పుల గట్టయ్య, మంథని నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ గా మంథని సాయికుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు ఫోరం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని యువతకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు రామడుగు మారుతీ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, రొడ్డ లింగయ్య, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, మాదాసి అనిల్, పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం..

### విద్యార్థి నేతల అరెస్టుపై వామపక్ష సంఘాల ఆగ్రహం

**కరీంనగర్ టౌన్, జూలై 10, ( జనంసాక్షి)**
రాష్ట్ర విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నిర్వహించిన కెజీ నుంచి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని వామపక్ష విద్యార్థి సంఘాలు (ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐడీఎస్ఓ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ తదితర సంఘాలు) తెలిపాయి. బంద్‌లో భాగంగా తెలంగాణ చౌక్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించిన విద్యార్థి నాయకులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారని ఆరోపించాయి. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థి ఉద్యమా లను అణచివేసే చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు రామప్రతాప్, అంగడి కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, ఏఐఎస్‌బీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతీకము రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

**మంథని, జూలై 10, (జనంసాక్షి) :**
కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ నెల 14న భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్ల ఓపెన్ కాస్ట్, శాత్రాజపల్లి బొగ్గు గనిని సందర్శించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ కోరారు. ఈ సందర్శన ద్వారా సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, గనుల విస్తరణ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రాంత అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డగా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా బొగ్గు గనుల ప్రాంతాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొండపాక సత్య ప్రకాష్ అన్నారు. ఈ పర్యటన భూపాలపల్లి జిల్లాకు మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రివర్యులకు ఘన స్వాగతం పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఇందిరమ్మ ఇంటి పేరుతో ఓ ప్రజా ప్రతినిధి డబ్బుల డిమాండ్

### బి,జె,పి నాయకుల ఆరోపణ

**సిరిసిల్ల టౌన్ జూలై 10 (జనంసాక్షి)**
ఇల్లు ఇప్పిస్తానని ఇంటి మంజూరు పేరుతో ఓ పేద కుటుంబం నుంచి కీలకమైన ప్రజాప్రతినిధి డబ్బులు డిమాండ్ చేశారంటూ బిజెపి పట్టణ అధ్యక్షుడు దోమల శ్రీకాంత్ ఆరోపించారు సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ నాయకుల తీరు మారడం లేదంటూ దూయబెట్టారు సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ అన్యాయాల తీరు మితిమీరిందని విమర్శించారు ప్రతి ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవడం బిఆర్ఎస్ నాయకులకు ఆనవాయితీగా మారిందన్నారు ఇందిరమ్మ ఇంటి కోసం ప్రజాప్రతినిధి ఓ పేద కుటుంబంలో నుంచి డబ్బులు డిమాండ్ చేశారని అనంతరం బాధిత కుటుంబ సభ్యులను అర్ధరాత్రి వారి ఇంటికి వెళ్లి బెదిరించారని ఆయన పేర్కొన్నారు ఈ ఘటనపై పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం

○పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి
○ ప్రభుత్వ పాఠశాలలను పరిమితం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
○మల్లారపు ప్రశాంత్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి




**సిరిసిల్ల టౌన్ జూలై 10 (జనంసాక్షి)**
ఎస్,ఎఫ్,ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఎస్,ఎఫ్,ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించినప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని, పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నాయని విమర్శించారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ, నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా, జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని కోరారు.జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ముబారక్, మహేష్, నిఖిల్, అన్వేష్, రాహుల్, సాయి, శివ, వెన్నెల, అఖిల, స్నేహిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కనగర్తి లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముందస్తు జన్మదిన వేడుకలు

### ○విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ ○మట్ట పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు

**ఇల్లందకుంట, జూలై 10 (జనంసాక్షి)**
ఇల్లంతకుంట మండలంలోని కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మట్టా పవన్ రెడ్డి పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తు జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఘనంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. "విద్యే సమాజ అభివృద్ధికి పునాది" అనే భావనతో ఈ చిన్న సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగాబండి సంజయ్ ప్రజాసేవ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండి దీర్ఘాయుష్షుతో ఉండాలని, ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులు, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనకు ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి,ఉప్పుల శ్రీనివాసరెడ్డి,బచ్చల భానుచందర్, అరవింద్ రెడ్డి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు భారతీయ సాంప్రదాయ కళలు, సంస్కృతిపై అవగాహన

**జనం సాక్షి రాయికల్ జూలై 10:**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు భారతీయ సాంప్రదాయ కళలు, సంస్కృతిపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ఆవరణలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ కళాకారులు తులిక రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ... కేవలం చదువే కాకుండా విద్యార్థుల్లో సర్వతో ముఖాభివృద్ధికి ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మన పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఐటీ బాసర విద్యార్థులు ఉధితప్రియా, నిఖిల రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంత రావు,రవికుమార్, రతిలాల్ రాజశేఖర్,మహేష్, ఆనంద్, రజిత, బలమురళి, జీవన్ రెడ్డి, మల్లారెడ్డి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉద్యోగావకాశాలకు దోహదపడే ఏఈడీపీ కోర్సులు..

### ఎస్ఆర్ఆర్ కళాశాలలో ప్రవేశాలు

**కరీంనగర్ టౌన్, జూలై, ( జనంసాక్షి)**



విద్యార్థులకు డిగ్రీతో పాటు పరిశ్రమల అనుభవం, నైపుణ్యాభివృద్ధి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ ఀ సైన్స్ కళాశాల (అటానమస్), కరీంనగర్ 2026?27 విద్యా సంవత్సరానికి అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె. రామకృష్ణ తెలిపారు.ప్రస్తుతం కళాశాలలో బి.కాం (రిటైల్ ఆపరేషన్స్), బి.కాం (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్?బీఎఫ్ఎస్ఐ), బి.ఎస్‌సీ (హెల్త్ కేర్) ఏఈడీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు ప్రముఖ పరిశ్రమలు, బ్యాంకులు, రిటైల్, హెల్త్‌కేర్ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ, ప్రాక్టికల్ అనుభవం, నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. దీంతో చదువు పూర్తయ్యే నాటికే ఉద్యోగ రంగానికి అవసరమైన నైపుణ్యాలు అలవడి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.దోస్త్?2026 ద్వారా ఇప్పటికే కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఇంట్రా కాలేజ్ ఫేజ్ ద్వారా కోర్సు మార్పు చేసుకునే అవకాశం ఉందని, ఆసక్తి గల విద్యార్థులు జూలై 13లోగా తమ దోస్త్ లాగిన్ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సీట్ల కేటాయింపు జూలై 14న జరుగుతుందని తెలిపారు.ఇంట్రా కాలేజ్ ఫేజ్ అనంతరం మిగిలిన సీట్లను దోస్త్ స్పెషల్ ఫేజ్ ద్వారా భర్తీ చేస్తామని పేర్కొన్న ప్రొ. కె. రామకృష్ణ, ఇంకా ప్రవేశాలు పొందని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ ఀ సైన్స్ కళాశాలలో చేరాలని కోరారు.



## పారిశుధ్య లోపంతో ప్రజల అవస్థలు

**చందుర్తి ( జనంసాక్షి ):**
మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా పరిశుభ్రత లోపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్ల పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. డ్రైనేజీలు కూడా పూడిపోయి మురుగు నీరు దుర్గంధం వెదజల్లుతుంది. పారిశుధ్యం లోపించి వీధులు అస్తవ్యస్తంగా మారాయి. వీధు ల్లో ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. చెత్త పేరుకుపో యి, డ్రైనేజీల్లో మురుగు పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి.దీంతో వ్యాధుల భయంతో ప్రజలు వణికిపోతున్నారు. పలు వీధుల్లో అంతర్గత రహదారుల పక్కనున్న డ్రైనేజీల్లో నీరు నిలిచి రోడ్ల ప్రక్కన గుంపులుగా గడ్డి పెరుగుతోంది.దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం ప్రధాన వీధుల్లోనే పారిశుధ్య పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన పైప్ పగిలి నెలరోజులుగా నీరు వృధాగా పోతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.వర్షాకాలం ఆరంభంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మరిన్ని భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి ఎలా ఉంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.




## కరీంనగర్ జిల్లా విద్యుత్ ఉద్యోగుల కుటుంబ సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గం ఎన్నిక

**కరీంనగర్ టౌన్, జూలై 10, ( జనంసాక్షి)**
కరీంనగర్ జిల్లా విద్యుత్ ఉద్యోగుల కుటుంబ సంక్షేమ సంఘం (రిజి. నెం.1205/1985) సర్వసభ్య సమావేశం జూలై 9న కరీంనగర్ మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో జంపాల రాజం చైర్మన్‌గా, కామ తిరుపతి ఉపాధ్యక్షుడిగా, కంజర్ల మహదేవ్ ప్రధాన కార్యదర్శిగా, కొండ వేణుగోపాల్ కోశాధికారిగా, లౌద్య నౌసిలాల్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

## ప్రతి ఓటర్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి ప్రభుత్వ అధికారులు

**ముస్తాబాద్ జులై 10 (జనంసాక్షి)**



ముస్తాబాద్‌లో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బిఎల్ఓ ల సమావేశం సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నేపథ్యంలో పార్టీ బి ఎల్ ఓ లు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పార్టీకి ఎలాంటి నష్టం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు సూచించారు. నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు, బి ఎల్ ఓ లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కొమ్ము బాలయ్య,సర్వర్ పాషా,ఏద్దండి నర్సింహా రెడ్డి ముస్తాబాద్ మండల పార్టీ నాయకులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఆచార్య నిరంతర ప్రశిక్షణా వర్గం ప్రారంభం

**కరీంనగర్ టౌన్ జూలై 10, ( జనంసాక్షి)**
శ్రీ సరస్వతీ విద్యాపీఠం, తెలంగాణ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో విభాగ్ స్థాయి ప్రాథమిక, శిశువాటిక ఆచార్యుల కోసం రెండు రోజుల నిరంతర ప్రశిక్షణా వర్గం శుక్రవారం ప్రారంభమైంది. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపర్చడం, విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడమే ఈ శిక్షణా వర్గం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, కార్యదర్శి మెచినేని దేవేందర్ రావు, శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, విభాగ్ ఉపాధ్యక్షులు కోట లక్ష్మారెడ్డి, పాఠశాల సంయుక్త కార్యదర్శి కొత్తూరు ముకుందం, జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి బాజోజు శ్రీనివాస్ పాల్గొని శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో ఆచార్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ఉపాధ్యాయులదేనని అన్నారు.నూతన విద్యా విధానానికి అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు చేసుకుంటూ, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ప్రతి ఆచార్యుడు నిరంతరం తన జ్ఞానాన్ని, బోధనా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ సమాజ నిర్మాణంలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా వర్గంలో బోధనా విధానాలు, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల మనోవిజ్ఞానం, విలువల ఆధారిత విద్య, కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై నిపుణులు సమగ్ర శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో విభాగ్ పరిధిలోని పాఠశాలల ప్రధానాచార్యులు, సుమారు 160 మంది ఆచార్యులు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం బాధ్యులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని నిర్వాహక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర రణధీర్ తెలిపారు.



# సిరికొండ ఆదర్శ పాఠశాలలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ ఉచిత డిజిటల్ తరగతుల ప్రారంభం

◆జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ

◆ గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశం

◆ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి పిలుపు

సిరికొండ, జూలై 10 (జనం సాక్షి): గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం దేశంలోని అత్యుత్తమ విద్యా వనరులను అందిపుచ్చుకుని ఉన్నత విద్యలో రాణించాలనే లక్ష్యంతో తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల, సిరికొండలో ఫిజిక్స్ వాలా (పీడబ్ల్యు), ఖాన్ అకాడమీ ఉచిత ఆన్‌లైన్ డిజిటల్ తరగతులను ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నిపుణుల బోధనతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన అంశాలను ఇంటి వద్ద నుంచే నేర్చుకునే అవకాశం కల్పించడం విశేషమన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి యోగితా రానా, విద్యాశాఖ కమిషనర్ శ్రీ నవీన్ నికోలస్, తెలంగాణ ఆదర్శ పాఠశాలల సంచాలకులు శ్రీ శ్రీనివాస్ చారి ఆదేశాల మేరకు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అశోక్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ఉచితంగా అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన డిజిటల్ విద్యను అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఫిజిక్స్ వాలా ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం వంటి సబ్జెక్టులతో పాటు ఇంజినీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్), జాతీయ వైద్య ప్రవేశ అర్హత పరీక్ష (నీట్), భారతీయ సాంకేతిక విద్యాసంస్థల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఐఐటీ?జేఈఈ), ఉమ్మడి న్యాయ ప్రవేశ పరీక్ష (క్లాట్)లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ అందించబడుతోందన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రవేశ గుర్తింపు సంఖ్య (లాగిన్ ఐడీ), రహస్య సంకేత పదం (పాస్‌వర్డ్) విద్యార్థులకు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఖాన్ అకాడమీ ద్వారా 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం తదితర సబ్జెక్టుల్లో భావనాత్మక బోధన అందుబాటులో ఉందన్నారు. ప్రతి విద్యార్థి తనకు



అనుకూలమైన సమయంలో ఈ పాఠాలను వీక్షించి పునశ్చరణ చేసుకునే అవకాశం ఉండటంతో విద్యా నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. ఈ డిజిటల్ విద్యా వేదికలను విద్యార్థులు ప్రతిరోజూ వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆన్‌లైన్ తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి కోరారు. మరిన్ని వివరాల కోసం తల్లిదండ్రులు తమ స్మార్ట్‌ఫోన్‌తో పాఠశాలకు వచ్చి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత విద్యా అవకాశాలను సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



ప్రముఖ వ్యాపారవేత, సుబిషి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి ప్రతినిధి జూలై 10 (జనంసాక్షి) ఈరోజు కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ మండలం జనగామ గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత, సుబిషి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి గారిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి శ్రీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు తమ బృందంతో కలిసి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, పారిశ్రామిక రంగ విస్తరణ, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి పారిశ్రామికవేత్తల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధి కల్పనతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి గారి సేవలను అభినందించారు. అనంతరం తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి గారు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీద మహేష్,డిసిసి ఉపాధ్యక్షులు అధ్యక్షులు పంపరి లక్ష్మణ్,డిసిసి ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్, మాజీ కౌన్సిలర్లు జమీల్, సలీం,రంగా రమేష్ గౌడ్,పిడుగు సాయిబాబు, చింతల రవీందర్ గౌడ్, ఉన్నారు.

# అట్టహాసంగా రైతు ఆశీర్వాద సభ: హర్షం వెలిబుచ్చిన అన్నదాతలు

## కంజర్ రైతు వేదిక నుండి రైతులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 10 : జనం సాక్షి అన్నదాతకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రస్తుత ఖరీఫ్ సీజన్-2026 కు సంబంధించి నిధులను అందించిన నేపథ్యంలో శుక్రవారం అట్టహాసంగా రైతు ఆశీర్వాద సభ నిర్వహించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనగా, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వర్చువల్ విధానం ద్వారా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు వేదికల నుండి రైతులు ఎంతో ఆసక్తితో వీక్షించారు. ఇందులో భాగంగానే మోపాల్ మండలం కంజర్ రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కల్లు గీతా కార్మిక సొసైటీ చైర్మన్ శేఖర్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఆత్మ పీ.డీ తిరుమల ప్రసాద్ తదితరులు స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ. 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు భరోసా నిధులను వినియోగిస్తూ ఖరీఫ్ పంటల సాగుకు శ్రీకారం చుట్టామని రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



**ఎన్యూమరేషన్ ఫారం అందించకపోతే ఓటరు జాబితాలో పేరు గల్లంతు : కలెక్టర్**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అనుసరిస్తూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బూత్ లెవెల్ అధికారికి అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. కంజర్ రైతు వేదికలో కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రతి ఓటరు ప్రాధాన్యత ఇస్తూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలు బీఎల్ఓ లకు సమర్పించాలని అన్నారు. లేని పక్షంలో ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు అందరూ ఎన్యూమరేషన్ ఫారంలు అందించాలని, ఈ మేరకు ప్రజాప్రతినిధులు కూడా తమవంతు బాధ్యతగా చొరవ చూపాలని అన్నారు.

## ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి

### మండల ఏవో భానుశ్రీ



కామారెడ్డి ప్రతినిధి జూలై 10 (జనం సాక్షి) తెలంగాణలో ఎల్-నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు ఆరు తడి పంటలను సాగు చేయాలని మండల ఏవో భానుశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు వేయాలని, ఎల్ నినో అనేది పసిఫిక్ మహాసముద్రం మధ్య, తూర్పు భాగంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరగడం వల్ల ఏర్పడినట్లు దీని వల్ల తెలంగాణలో సాధారణ వర్షపాతం తగ్గి, వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని మండల రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరిపంట సాగును తగ్గించాలని మొక్కజొన్న, సోయాబీన్, పెసర్లు, అలసందలు, మినుములు, కందులు, పత్తి, వివిధ రకాల కూరగాయల ఆరుతడి పంటలను సాగు చేయాలని, రైతులు శాస్త్రీయ సలహాలను పాటించాలని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని సాగు చేసుకోవాలని సూచించారు.

# తల్లి కొడుకు కలిసి తండ్రిని కడ తేర్చారు

సుల్తానాబాద్,జూలై 10(జనంసాక్షి) : తల్లి కొడుకు కలిసి తండ్రిని కడతేర్చిన హృదయ విదారక సంఘటన మండలంలోని కదంబపూర్ లో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే, మండలంలోని కదంబాపూర్,గ్రామపంచాయతీ పరిధిలో గల తుర్కకాశి పల్లికి చెందిన సయ్యద్ గోరేమియ్య తండ్రి సయ్యద్ మస్తాన్ వయస్సు 40 సం" ను గురువారం రాత్రి తల్లి,కుమారుడు కలిసి మట్టి పెల్లతో కొట్టి హత్య చేశారు. సుల్తానాబాద్ ఎస్ ఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత ఆరు నెలలుగా భార్యాభర్తల మధ్య గొడవలు కొనసాగుతున్నాయని,కొద్దిరోజుల క్రితం పెద్దల సమక్షంలో పంచాయతీ సైతం నిర్వహించారని,ఆయినా గొడవలు సద్దుమనగక పోవడంతో సయ్యద్ గోరేమియా రెండు నెలలుగా మెట్ పల్లి ప్రాంతానికి వెళ్లి నివసిస్తున్నాడని తెలిపారు. మూడు రోజుల క్రితం తురకకాశి పల్లెకు వచ్చి సయ్యద్ గోరమియా తన తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడని గురువారం రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో భార్య వద్దకు వెళ్లిన తర్వాత భార్య కుమారుడు తో గొడవ పడ్డాడని,కుమారుడు సయ్యద్ అలీ 18 సం" మట్టి పెల్లతో బలంగా కొట్టాడని, తల్లి వద్ద ఉన్న నీళ్ల సీసాతో కొట్టడంతో చనిపోయాడని ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. తండ్రి మస్తాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు

## ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



సిరికొండ, జూలై 10 (జనం సాక్షి): సిరికొండ మండలంలోని చీమన్‌పల్లి గ్రామంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి రూ.5 లక్షల అభివృద్ధి నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని గ్రామ సర్పంచ్ కల్లెం నర్సయ్య, ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక, సామాజిక అభివృద్ధికి ఆలయాలు కూడా కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల కోరిక మేరకు చీమన్‌పల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ కల్లెం నర్సయ్య, ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరబోతున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందులాల్, రాజారెడ్డి, శ్రీనివాస్‌తో పాటు గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# యాదవ్ నగర్‌కు విద్యుత్ వెలుగులు

## ఏడవ వార్డులో 14 విద్యుత్ పోల్స్ తో ఆధునికరణ

- 10 సంవత్సరాల చీకటి నుండి విముక్తి
- కౌన్సిలర్ వరప్రదీప్ చొరవతో సుందరీ కరణ
- బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- సందర్శించిన మున్సిపల్ చైర్మన్ కమిషనర్







**సుల్తానాబాద్,జూలై 10(జనంసాక్షి) :** ఎట్టకేలకు 10 సంవత్సరాల అంధకారం నుండి యాదవ నగర్ ప్రజలకు విముక్తి కలిగింది. గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో యాదవ నగర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు యాదవ నగర్ గురించి పట్టించుకున్న దాఖలాలే లేవు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నూతన పాలకవర్గం ఏర్పాటు చేసి ఆరు నెలల కాలంలోనే అన్ని వార్డులపై దృష్టి సారించి గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి కనీస సౌకర్యాలు కల్పించుటకు నిధులు మంజూరు చేస్తూ ప్రాధాన్యత ఇవ్వడంతో వార్డులకు కావలసిన మౌలిక వసతులను కల్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో, ముఖ్యంగా ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ యాదవ నగర్ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. శుక్రవారం యాదవ నగర్ తో పాటు విజ్ఞాన్ పాఠశాల వీధి గత కొంతకాలంగా కరెంటు సౌకర్యం లేక రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో, కరెంటు పోల్స్ తో పాటు సిసి రోడ్డు నిర్మాణం చేసి ఆ కాలనీవాసుల చిరకాల వాంఛ నెరవేర్చారు. యాదవ నగర్ లో జడల నాగరాజు కూకట్ల రవి ఇంటి నుండి కూ కట్ల రాములు, కావేటి సదానందం ఇంటి నుండి కావేటి కుమార్ ఇంటి వరకు, రౌతు సూర్యం ఇంటి నుండి బోయిని లక్ష్మణ్, విజ్ఞాన్ పాఠశాల ముందు కాలనీ ఆర్నకొండ నరసయ్య ఇంటి నుండి రుద్రారపు కనకయ్య ఇంటి వరకు దాదాపు 14 కరెంటు పోల్స్ వేసి సుందరికరించారు. దీంతో ఆ కాలనీలో విద్యుత్ వెలుగుల తో కళకళలాడునున్నాయి. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణతోపాటు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు దాసరి విజయ్ కుమార్, రౌతు సూర్యం, అమ్ముల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయి కిరణ్ ఔదార్యం

**- వింత వ్యాధితో బాధపడుతున్న బాధిత కుటుంబానికి 5,000 ల,రూపాయల ఆర్థిక సహాయం**
**- మరిన్ని,సహాయ సహకారాలు అందిస్తానని హామీ**
**- ఆరవ వార్డులో కొనసాగుతున్న ఆర్థిక సహాయాలు**

**సుల్తానాబాద్,జూలై 10(జనంసాక్షి) :** ఆరవ వార్డులో వింత వ్యాధితో బాధపడుతున్న బాలుని అక్కున ఆదుకొని ఆర్థిక సహాయం అందజేసి, నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్. వివరాలలోకి వెళితే ఆరవ వార్డు కు చెందిన నిరుపేద కుటుంబం సిరికొండ నందిని కుమారుడు సిరికొండ మన్విత్ గత సంవత్సర కాలంగా కవాసకి అనే వింత వ్యాధితో బాధపడుతున్నాడు. నందిని నిరుపేద కుటుంబానికి చెందినది కావడంతో వారి కుటుంబం ఆరవ వార్డు కౌన్సిలర్ భాగం సాయికిరణ్ ను ఆశ్రయించగా,గత కొంతకాలంగా ఆసుపత్రికి వెళుతూ చికిత్స చేయించుకుంటున్నారు. నందిని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగు లేకపోవడంతో శుక్రవారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాకంసాయికిరణ్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయాల్సిందిగా అనుచరులైన,ఆరేపల్లి కిరణ్,న్యాతరి దేవేందర్,ఆరెపల్లి హేమను రాజు చిలుముల స్టాలిన్ కు సూచించగా,వారి నివాసానికి వెళ్లి తక్షణ సహాయంగా,5000 రూపాయలు అందజేశారు. తర్వాత చికిత్సకు అవసరమయ్యే డబ్బులను తాను సమకూర్చుతానని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. మన్విత్ ఆరోగ్యం నిలకడగా ఉండే అంతవరకు వారి కుటుంబానికి అండగా ఉంటానని భాకం,సాయికిరణ్ తెలిపారు. నందిని తల్లి తోపాటు నందిని సొంత ఇల్లు లేకపోవడంతో కిరాయి ఇంటిలోనే నివాసం ఉంటున్నారు. ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిపేట, జూలై 10, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూడిద రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేకే మహేందర్ రెడ్డి పేరిట ఆలయ ప్రధాన పూజారి గుండె శర్మ ఆధ్వర్యంలో అర్చన చేశారన్నారు. అనంతరం పాత బస్టాండ్‌లో కేక్ కట్ చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిస్వార్థంగా సిరిసిల్ల నిమోజకవర్గంలో గత నాలుగు పర్యాయలు ఓడిపోయినప్పటికి నియోజక వర్గ ప్రజలను మాత్రం విడిచిపెట్టకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ షేక్ సాబేరా బేగం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, సర్పంచులు కల్లూరు బాపురెడ్డి, మేడిపల్లి జ్యోతి దేవానందం, మామిండ్ల కిషన్, నెత్తెట్ల లక్ష్మయ్య, మాదాసు స్రవంతి బాబు, మూడవత్ సరోజన, డైరెక్టర్లు గంట చిన్నలక్ష్మి, శ్రీనివాస్ యాదవ్, గుల్లపల్లి లక్ష్మారెడ్డి, శెట్టిపల్లి బాలయ్య, తిరుపతి రెడ్డి, నాయకులు బండారి బాల్‌రెడ్డి, జజ్జరి దేవేందర్, మధుసూదన్ రెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, షేక్ గౌస్, మల్లారెడ్డి తేజ, శ్రీనివాస్, బాబు, భాస్కర్, దండు శ్రీనివాస్, గుర్రాల రాజిరెడ్డి, వెంకటేష్ మూర్తిలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ వరప్రదీప్ కు అభినందనల వెల్లువ

**- వార్డు అభివృద్ధిలో మరో మైలురాయి - ఆదర్శ వార్డుగా ఏడవ వార్డు**





**సుల్తానాబాద్,జూలై 10(జనంసాక్షి) :** ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ కు అభినందనల వెల్లువల పర్వం కొనసాగుతోంది.నిత్యం ఏడవ వార్డు అభివృద్ధి కోసం పరితపిస్తూ, తనదైన శైలిలో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్న శుభ సందర్భంగా, ఏడవ వార్డు ప్రజలు వరప్రదీప్ ను ఘనంగా సన్మానించి అభినందిస్తున్నారు. వార్డు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ముందున్న కౌన్సిలర్ వరప్రదీప్, త్రాగు నీటితో పాటు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించి వార్డు ప్రజల మన్ననలను పొందుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఏడవ వార్డును, సుందరంగా తీర్చిదిద్దడంలో సఫలీకృతుడయ్యారు. ఈ,సందర్భంగా, కౌన్సిలర్ వరప్రదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,సహాయ సహకారాలతో, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ప్రోత్సాహంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలో జరిగిన గ్రామాభివృద్ధికి- కార్యచరణ శిక్షణలో పాల్గొన్న భిక్కనూర్ సర్పంచ్






**భిక్కనూరు జూలై 10 (జనం సాక్షి)** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలుపై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో శు క్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు,ఈ శిక్షణ కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రణాళికలు,16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం,గ్రామాల స్వంత ఆదాయ వనరుల పెంపు, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు తదితర అంశాలపై మార్గనిర్దేశం చేశారు.శిక్షణలో వివరించిన అంశాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ తెలిపారు.

## సిహెచ్ సీ నిర్మాణ పనులను పరిశీలించిన డిఎంహెచ్ వో



**ఇల్లంతకుంట జులై 10(జనంసాక్షి )** ఇల్లంతకుంట మండలంలో నూతనంగా నిర్మిస్తున్న సామజిక ఆరోగ్య కేంద్రం( సీహెచ్ సీ )భవనాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అల్రెడ్ శు క్రవారం రోజున తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యత, భద్రత ప్రమాణలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమిక్షించ నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యలకు అనుగుణంగా భవనాన్ని నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక వసతులు కలిపించాలని చెప్పారు.